క్లుప్తంగా

గోశాల ఆలయానికి విరాళం



ఊట్కూరు: మండలంలోని గోశాల హనుమాన్ మందిర్ నిర్మాణానికి బీకేఆర్ ఫౌండేషన్ అధినేత బాలకృష్ణారెడ్డి తరుపున మక్తల్ మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి శనివారం రూ. 50వేల నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడు బాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, ఎల్కోటి జనార్దన్‌రెడ్డి, ఎల్కోటి లక్ష్మీకాంత్‌రెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఏఈఓకు సన్మానం



మాగనూర్: మండల కేంద్రంలో క్లస్టర్ పరిధిలో హరీష్‌కుమార్ శెట్టి ఏఈఓగా విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారం దేవరకద్ర మండలం కోయిల్‌సాగర్‌కు బదిలీపై వెళ్తుండటంతో గ్రామస్తులు ఆయనను స్థానిక రైతువేదికలో శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాలు అమలు చేయాలి

మక్తల్: కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. వివిధ ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, తదితర సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. ఈ నెల13న కార్మికుల సమస్యలపై అధ్యయనం చేసి ఆయా మండలకేంద్రంలో రీలే దీక్షలు చేపడుతున్నామన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే 28న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు గోవిందు రాజు, పుంజనూర్ ఆంజనేయులు, కాశీనాథ్ ఉన్నారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి



ధన్వాడ: రజకులను బీసీ ఏ గ్రూప్ నుంచి ఎస్సీ జాబితాలో చేర్చాలని జిల్లా రజక సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 18 రాష్ట్రాలలో రజకుల ఎస్సీ జాబితాలో ఉన్నారని, కానీ తెలంగాణలో మాత్రం బీసీ ఏ గ్రూపులో ఉండడంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 10న మండలంలోని చాకలి ఐలమ్మ వర్ధంతిని రజక సంఘాల సారథ్యంలో నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో పటేల్ నర్సింహులు, నాయకులు భాస్కర్, కురుమన్న, బాలకృష్ణయ్య, కోతిరాజు, రాములు, అంబర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

అధిక వర్షాలతో పత్తిపంటకు నష్టం



కృష్ణా: మండలంలోని ఇటీవల కురిసిన భారీవర్షాకు పత్తిపంట పొలాలల్లో నీరు నిలిచి పూత, కాయలు నేలకు రాలుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట చేతికొచ్చే సమయంలో పంటలకు తెగుళ్ల వ్యాపించడం తోపాటు ఉన్న కాయలు కూడా రాలిపోతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో కున్సిలో 30ఎకరాల వరకు పత్తి పంటకు నష్టం వాటిల్లింది. అలాగే ముడుమాల్లో పది ఎకరాల పత్తి పంటకు నష్టం వాటిల్లిందని మండల వ్యవసాయ అధికారులు తెలియజేశారు. అధిక వర్షాలతో తీవ్రంగా నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని భాధిత రైతులు కోరుతున్నారు.

భగవద్గీత పుస్తకాల పంపిణీ

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక బండమీదిపల్లిలోని సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు భగవద్గీత పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షుడు పి.యాదయ్యగుప్తా, కె.శ్రీనివాసులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



కోస్గిలో కొలువుదీరిన భారీ గణనాథుడు



కున్సిలో..



మరికల్‌లో

కొలువుదీరిన గణనాథులు

కోస్గి: వినాయక చవితిని పురస్కరించుకొని మండలంలోని ఊరూరా చవితి వేడుకలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. వివిధ రకాలుగా ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపాల్లో గణనాథులను ప్రతిష్ఠించి వేడుకలు నిర్వహిస్తున్నారు. ఇదేక్రమంలో మండలంలోని అన్ని గ్రామాలతోపాటు పట్టణంలోని బహర్‌పేట, బీసీ కాలనీ, తెలుగువీధి, కలాల్‌వాడీ, పలు కాలనీల్లో గణనాథులు కొలువుదీరారు.

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు..

స్థానిక శివాజీ చౌరస్తాలో ప్రతిరోజు విద్యార్థులు, కళాకారులతో వివిధ రకాల ప్రదర్శనలు, పౌరాణిక నాటక ప్రదర్శనలు, జానపద కళలు, నృత్య ప్రదర్శనలు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.

మక్తల్: పట్టణంలోని యాదవనగర్‌లో బీరలింగేశ్వర ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపాల్లో ఆదివారం బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమలో శ్రీనివాస్‌గుప్తా, కౌన్సిలర్ మొగులప్ప, లింగం, మహాదేవ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద: మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రధాన ఆలయాల్లో ప్రత్యేక మండపాల్లో గణనాథులు కొలువుదీరారు. వినాయక చవితి సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు యువజన సంఘాల ఆధ్వర్యంలో గణనాథులు పూజలందుకున్నారు. తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

మండలంలోని కాన్‌కుర్తిలో ఛత్రపతి శివాజీ యువసేనా ఆధ్వర్యంలో గత ఎనిమిది సంవత్సరాలు మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించి పూజలు నిర్వహిస్తున్నారు. పర్యావరణాన్ని పరిరక్షించే కార్యక్రమంలో భాగంగా మట్టి వినాయకుడిని పూజిస్తున్నామని నిర్వాహకులు తెలియజేస్తున్నారు.

మరికల్: మండలంలో గ్రామ, గ్రామాన వాడవాడల్లో భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలు నిర్వహించారు. ఈ మేరకు.. వినాయక మండపంలో ఏర్పాటు చేసిన విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. అలాగే వివిధ అవతరాల్లో గణేష్ విగ్రహాలను ఏర్పాటుచేసి పూజ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

ధన్వాడ: వినాయకచవితి సందర్భంగా శనివారం



మరికల్‌లో గణనాథుడికి పూజలు చేస్తున్న యువకులు

మండలంలోని వివిధ గ్రామాల్లో గణనాథులను ప్రతిష్ఠించారు. మండల కేంద్రంలోని మారుతినగర్ కాలనీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపాల్లో ఆమె పూజలు అచేశారు. అలాగే కంచుకోటలో గౌడసంఘం నాయకులు ఆమెను సన్మానించారు.

కృష్ణా: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో శనివారం వివిధ రకాలుగా ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపాల్లో గణనాథులను ప్రతిష్ఠించి పూజలు చేస్తున్నారు. అంతకుముందు యువకులు మేళతాళలతో గ్రామ పురవీధుల్లో హిందు సాంస్కృతిక, సాంప్రదాయల ప్రకారంగా భజనలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు.

మాగనూర్: మండల కేంద్రంలోని మండల గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో, గౌడ్స్ యూత్, బీరలింగస్వామి యూత్, జైశ్రీరాం యూత్, మరికొన్నిచోట్ల గణనాథులు కొలువుదీరాయి.

ఊట్కూరు: మండలంలో ఆయా గ్రామాల్లో ఆలయాల వద్ద ప్రధాన కూడళ్ల వద్ద వినాయక విగ్రహాలను భక్తిశ్రద్ధలతో ప్రతిష్టించారు. ఊట్కూరులోని బస్టాండ్ నుంచి భజనలు చేస్తూ, నృత్యాలు చేస్తూ విగ్రహాలను శోభయాత్ర చేపట్టి వివిధ ఆలయాల వద్ద విగ్రహాలను ప్రతిష్టించారు. మండలంలో 145 విగ్రహాలు, ఊట్కూరులో 21 విగ్రహాలను ప్రతిష్టించినట్లు ఎస్ఐ కృష్ణం రాజు తెలిపారు.

మద్దూరు: వినాయక చవితి సందర్భంగా మండలంలో వివిధ అకృతులలో చేసినా గణనాథులు మండపాల్లో శనివారం కొలువుదిరాయి. మండల కేంద్రంలో 75 పైగా మండపాల్లో గణనాథులను ఉంచారు. అంతకుముందు పాతబస్టాండ్ అంజనేయస్వామి ఆలయం వద్ద గణనాథులకు ప్రత్యేపూజలు నిర్వహించి ట్రాక్టర్లపై ఉంచి మండపాలకు తరలించారు. మండలంలో దాదాపు 300పైగా విగ్రహాలను ప్రతిష్ఠించారు.



కోస్గిలో..



దామరగిద్దలో



బిజ్వార్‌లో..



ధన్వాడలో..



నారాయణపేటలో..



హంసవాహిని స్కూల్‌లో



మక్తల్‌లో ..



మాగనూర్‌లో..



మద్దూరులో



దామరగిద్దలో..



ధన్వాడలో..

నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

దామరగిద్ద: ఉపాధిహామీ పథకంలో భాగంగా 2023 ఏప్రిల్ నుంచి 31మార్చి 2024 వరకు చేపట్టిన పనులపై చేపట్టిన 14 విడత సామాజిక తనిఖీ బహిరంగా సభ ప్రజా వేదికను సోమవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సాయిలక్ష్మి, ఒక ప్రకటనలో తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఈజీఎస్ పనులపై సామాజిక తనిఖీ బృందాలు గుర్తించిన అంశాలను ప్రజా వేదికలో వెల్లడించనున్నట్లు తెలిపారు. ఉపాధి కూలీలు, లబ్ధిదారులు హాజరు కావాలని కోరారు.

నేడు బీజేపీ సభ్యత్వ నమోదు

నర్వ: నేడు బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండలంలోని ఉదయం 11:00లకు నిర్వహిస్తున్నట్లు బీజేపీ జిల్లా కార్యదర్శి ప్రసన్న, బలరాంరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ డీకే అరుణ, మాజీ ఎమ్మెల్సీ రాంచంద్రరావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి హాజరవుతున్నారు. కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు, జిల్లా అధికారులు, కార్యదర్శులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ధన్వాడ: మండల కేంద్రంలోని కేజీబీవీ (టైప్-4 మోడల్ పాఠశాలలో) హెడ్ కుక్ పోస్టు ఖాళీగా ఉందని ఆశక్తి ఉన్నవారు ఈ నెల 9నుంచి 11వరకు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ అంజలిదేవి ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి పాస్ అయి, స్థానికంగా ఉన్న మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, వయస్సు 18నుంచి 35 సంవత్సరాల వయస్సు కల్గినవారు మండలంలోని ఎంఈఓ కార్యాలయంలో సందర్శించాలని తెలియజేశారు.

దివ్యాంగులకు వైద్యశిబిరం

నర్వ: మండల కేంద్రంలోని రైతువేదికలో సోమవారం దివ్యాంగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెన్నయ్యసాగర్ తెలిపారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరవుతున్నారన్నారు. ఉదయం 10గంలకు నిర్వహించే ఈ శిబిరంలో దివ్యాంగులకు ఉచిత పరికరాల కోసం వైద్యపరీక్షలు, నమోదు చేపట్టనున్నారన్నారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జైనల్లీపూర్‌లో

పాలమూరు: సుశృత ప్రజావైద్యశాల ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలో జైనల్లీపూర్‌లో వైద్యశిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో రక్తహీనత పరీక్షలు, షుగర్, ఈసీజీ పరీక్షలు చేశారు. అదేవిధంగా వైద్యులు మనోహర్‌రెడ్డి, హరీష్‌రెడ్డి, రాజేష్ అజ్మీర, వేణుగోపాల్, సుస్మిత, ప్రత్యూష పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి, అసవరమైన మందులు అందజేశారు. కొంత మందికి ఎక్స్‌రే, ఇతర వైద్య చికిత్స నిమిత్తం ఆస్పత్రికి రెఫర్ చేశారు.

ఆర్థిక సాయం అందజేత

మాగనూర్: ఉమ్మడి మండల విలేకరి వెంకటపతి భార్య లక్ష్మికి ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టుల సంక్షేమం కార్యక్రమంలో రూ. 1 లక్ష ఆర్థికసాయం చెక్కును సీఎం రేవంత్ అందించారు. మాగనూర్ గ్రామానికి చెందిన వెంకటపతి మండలంలో వివిధ పత్రికల్లో పనిచేశారు. 2022వ సంవత్సరంలో తీవ్ర అనారోగ్యంతో మృతిచెందారు. అయితే వారి కుటుంబసభ్యులకు జర్నలిస్టు సంక్షేమం ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సాయంతో పాటు భార్యకు ఐదు సంవత్సరాల పాటు రూ. 3 వేల పింఛన్ అందించనున్నారు.



చెక్కు అందుకుంటున్న వెంకటపతి భార్య లక్ష్మి

నిత్యావసర సరుకుల పంపిణీ

మక్తల్: మండలంలోని ఇటీవల కురిసిన భారీవర్షాలకు ఇళ్లకూలిపోయిన బాధితులకు నియోజకవర్గ నాయకుడు రాజుల ఆశిరెడ్డి నిత్యావసర సరుకులను అందజేశారు. ఆదివారం పట్టణంలోని ఆయా వార్డులలో బాధితులను పరామర్శించి బియ్యం, పప్పు, నూనెలను బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో అన్వర్, వన్నెకారి రాజు, సంతోష్, మన్నన్, రాజు, రాజన్న తదితరులు పాల్గొన్నారు.



బాధితులకు సరుకులు అందిస్తున్న నాయకులు

వైభవంగా తిరుమలేశుడి జాతర



జల్లి బిందెను ఊరేగిస్తున్న గ్రామస్తులు

మద్దూరు: నిడ్జింత శివారులోని గుట్టపై తిరుమలేశుని జల్లి ఉత్సవాలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. శ్రావణమాస అమావాస్య పూర్తయిన తర్వాత ఆదివారం గుట్టపై జాతర ఉత్సవాలు నిర్వహించారు. జల్లి ఉత్సవాల సందర్భంగా గ్రామం నుంచి మేళతాళల మధ్య జల్లి ఊరేగింపు నిర్వహించారు. స్వామివారికి గోపాల్‌రావు ఆచార్య బృందం ఆధ్వర్యంలో అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. ఈ మేరకు.. మాజీ ఎంపీపీ లక్ష్మినారాయణరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ప్రత్యేక పూజలకు కాంగ్రెస్ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి, పార్టీ నాయకులు హాజరై విశేష పూజలు నిర్వహించారు. జాతర సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు హాజరయ్యారు.



జాతరలో భక్తుల సందడి

విజయోత్సవ సభ పోస్టర్ విడుదల



మరికల్: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తు ఈ నెల 21న మండలంలోని టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విజయోత్సవ సభను నిర్వహిస్తున్నట్లు టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బాల్‌రాజ్, రామస్వామిలు అన్నారు. మండలంలోని పస్పుల గ్రామంలో ఆదివారం విజయోత్సవ సభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవస్థాపకుడు ఇటుక రాజు హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బాల్‌రాజ్, రామస్వామి, బాలకృష్ణ, రాజు, బీమన్న, సురేష్, వెంకటేష్, నర్సింహులు, హన్మంతు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కోయిల్‌కొండ: ఎస్సీ వర్గీకరణపై దేశ అత్యున్నత న్యాయం స్థానం ఇచ్చినటువంటి తీర్పుతో సామాజిక న్యాయం ఇప్పటికైనా అమలు కావాలని టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బాలరాజు అన్నారు. ఈ నెల 21న నిర్వహించనున్న ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభ పోస్టర్‌ను ఆదివారం మండల కేంద్రంలో విడుదల చేశారు. బాలరాజు, వెంకటయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కరాటే విద్యార్థులకు అభినందన



కరాటే విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి

నారాయణపేట రూరల్: పట్టణంలోని కృష్ణగోకులం స్కూల్‌లో ఆదివారం మాస్టర్ కేశవ్ అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్ట్‌గ్రేడింగ్ టెస్ట్‌లో ప్రతిభ చూపిన 25మంది చిన్నారులకు ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా లిఖితశ్రీ, కార్తిక్, స్రవంతి, రాజేశ్వరీలకు బౌన్‌బెల్ట్, భానుతేజ, ప్రశస్తలకు మెరున్‌బెల్ట్, అఖిల్, రుత్విక్, అద్వైత్, శివశంకర్, అశ్విని, అలోక్, కీర్తనలకు బ్లూబెల్ట్, సాత్విక, అమూల్య, జశ్విత, అభిలాష్, భావేష్ నాయుడులకు ఆరెంజ్‌బెల్ట్, బృందనాయుడు, ముకుంద, వరుణ్, రంజిత్, మహేశ్వరీ, జతిన్, నవ్యలకు ఎల్లోబెల్టులను అందుకున్నారు. అదే విధంగా ఆన్‌లైన్‌లో అంతర్జాతీయ కరాటేలో ఆస్ట్రియా తరపున కరాటేలో ప్రతిభచూపిన స్థానిక విద్యార్థి అనురాధ బంగారు పతకం సాధించడంపై ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మాస్టర్ అశోక్, కేశవ్‌గౌడ్, శివకుమార్ యాదవ్, రసూల్, కౌన్సిలర్ సలీం, మాజీ ఎంపీపీ సదాశివరెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ సుదర్శన్‌రెడ్డి, గందె చంద్రకాంత్ ఎస్ఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

స్వయం ఉపాధిలో రాణించాలి

నారాయణపేట: యువత వ్యాపార రంగాల్లో రాణించాలని స్థానిక ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. ఆదివారం నారాయణపేట పట్టణంలోని ఆదివారం మద్దెల్‌బీడ్‌కు చెందిన చార్టెడ్ అకౌంటెంట్, ఫైనాన్షియల్ అడ్వైజర్, సీఎఫ్ఓ చెన్నారెడ్డి నిర్వహిస్తున్న వర్కర్స్ ఎలక్ట్రిక్ షోరూంను ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో కంపెనీ ఫౌండర్ సీఈఓ రామ వేమిరెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

ధన్వాడ: మండలంలోని సంతబాజర్ పాఠశాలలో విధులలో నిర్వహించి జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డు అందుకున్న హెచ్ఎం కెంచె బాల్‌రాజ్‌ను ఆదివారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేశారు. స్థానిక భక్త మార్కండేయ స్వామి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం సన్మానం చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు బాల్‌రాజు, కార్యదర్శి శ్రీనివాసులు, వెంకట్రాములు, భాస్కర్, బాల్‌రాజు, సురేందర్, గోపి, బాలప్ప, విజయ్ కుమార్, రాము, రంఘయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు